సాక్షి వైఎస్ఆర్ జిల్లా

ఆదివారం । 17 । సెప్టెంబర్ । 2023



శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

- 8లో



వైభవంగా గంధం సమర్పణ

పెద్ద దర్గాలో శనివారం హజరత్ సయ్యద్‌షా అమీనుల్లా మహమ్మద్ మహమ్మదుల్ హుసేనీ చిష్టివుల్ ఖాద్రీ సాహెబ్ ఉరుసు ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.

- 8లో

వాతావరణం

గరిష్టం/కనిష్టం
34.7 /24.6

జిల్లాలో శనివారం 24.6 - 34.7 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 3.7 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.

- కడప అగ్రికల్చర్



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

YSR జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 86888 30051 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష, రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

17-09-2023

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
కడప	రూ. 775/-	మైదుకూరు	రూ. 920/-
కమలాపురం	రూ. 615/-	పులివెందుల	రూ. 760/-
ప్రొద్దుటూరు	రూ. 690/-	జమ్మలమడుగు	రూ. 625/-
బద్వేల్	రూ. 1,105/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

నేడు సమావేశం

కడప ఎడ్యుకేషన్ : కడప జిల్లా ప్రైమరీ మరియు సెండరీ టీచర్స్ కో–ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విశ్వనాథరెడ్డి, బాలశౌరిరెడ్డిలు తెలిపారు. ఉదయం 9.30 గంటలకు కడపలోని సీఎస్ఐ స్కూల్లో నిర్వహిస్తున్న ఈ సమావేశానికి సంఘ సభ్యులంతా తప్పకుండా హాజరుకావాలని కోరారు.

19న రెజ్లర్లు హాజరుకావాలి

కడప స్పోర్ట్స్ : ఎస్‌జీఎఫ్ అండర్–14, 17 విభాగాల్లో రెజ్లింగ్ జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 19వ తేదీ సాయంత్రం 6 గంటలకు కడప రైల్వేస్టేషన్ వద్ద హాజరుకావాలని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.అరుణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు విజయవాడలో నిర్వహిస్తున్నట్లు, ఇందులో పాల్గొనేందుకు రెజ్లర్లు తమ వెంట ఎలిజిబిలిటీ ఫారంలు నాలుగు సెట్లతో పాటు బోనఫైడ్, ఆధార్ సర్టిఫికెట్, గత ఏడాది మార్కులిస్టు జతపరచాలన్నారు. అందరూ కచ్చితంగా రెజ్లింగ్ దుస్తులు వెంట తీసుకురావాలని సూచించారు.

గడువు పెంపు

కడప ఎడ్యుకేషన్ : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు దరఖాస్తు చేసుకోనేందుకు, పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఈ నెల 25వ తేదీ వరకు గడువును పొడిగించినట్లు డీఈఓ రాఘవరెడ్డి తెలిపారు. ఈ పరీక్షకు 8వ తరగతి చదువుతూ కుటుంబ సంవత్సర ఆదాయం మూడున్నర లక్ష లోపు ఉన్న విద్యార్థులందరూ అర్హులన్నారు. ఆదాయ, కుల ధృవీకరణ పత్రములు లేని విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పరీక్ష జరిగే రోజుకు వాటిని సిద్ధం చేసుకోవాలన్నారు. పరీక్ష రుసుం జనరల్, బీసీ విద్యార్థులకు రూ.100, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.50 25వ తేదీ లోపు చెల్లించాలని తెలిపారు. ఇందుకు సంబంధించిన పత్రాలను ఈ నెల 28వ తేదీలోపు డీఈఓ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

30వ తేదీలోపు ఫీజు చెల్లించాలి

జిల్లాలో 2022–23 సంవత్సరానికి సంబంధించి 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు వచ్చే మార్చిలో పరీక్ష రాయుటకు 30వ తేదీ లోపు ఫీజును చెల్లించాలని డీఈఓ రాఘవరెడ్డి తెలిపారు. రూ. 50 అపరాధ రుసుంతో అక్టోబర్ 5వ తేదీ వరకు, రూ. 200 అపరాధ రుసుంతో అక్టోబర్ 11వ తేదీ వరకు, రూ.500 అపరాధ రుసుంతో అక్టోబర్ 16వ తేదీ వరకు గడువుందన్నారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

రాయచోటి అర్బన్ : అన్నమయ్య జిల్లా దిగువఅబ్బవరం వద్ద ఏర్పాటు చేసిన ఎంఐజీ జగనన్న స్మార్ట్ లేఔట్‌లో ప్లాట్లను పొంది 100శాతం సొమ్మును చెల్లించినవారికి ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించినట్లు అనుడా వైస్‌చైర్మన్ వై.ఓ.నందన్, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ తెలిపారు. లేఔట్‌లోని మొత్తం 250 ప్లాట్లు బుక్ అయ్యాయన్నారు. అందులో 50 మంది 100శాతం సొమ్మును చెల్లించారన్నారు. వారిలో 12మందికి శనివారం రాయచోటి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నందు జిల్లా పట్టణ ప్రణాళికా విభాగం అధికారి క్రిష్ణసింగ్, సబ్‌రిజిస్ట్రార్ గురుస్వామిలు రిజిస్ట్రేషన్ పత్రాలను అందించినట్లు తెలిపారు. ప్రతి శుక్ర, శనివారం రోజుల్లో అక్టోబరు చివరి వారం వరకు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఏవైనా అనుమానాలుంటే అనుడా ప్లానింగ్ కార్యదర్శులు కార్తీక్ 9966223500, వేణుగోపాల్‌నాయక్ 8142636706 నంబర్లలో సంప్రదించాలన్నారు.

రేపు మార్కెట్‌కు సెలవు

మదనపల్లె సిటీ : వినాయకచవితి పండుగ పురస్కరించుకుని ఈ నెల 18న టమాటా మార్కెట్‌కు సెలవు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి అభిలాష్ తెలిపారు. 17న సాయంత్రం రైతులు మార్కెట్‌కు టమాటాలు తీసుకురావద్దని సూచించారు.

'18వ తేదీనే వినాయకచవితి'

మదనపల్లె సిటీ : వినాయకచవితి పండగ 18వ తేదీన (సోమవారం) నిర్వహించుకోవాలని కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయ ఆస్థాన జ్యోతిష్య, వాస్తు, పంచాంగకర్త శివకుమార్‌శర్మ తెలిపారు. కాణిపాకంలో అదే రోజున నిర్వహిస్తున్నామన్నారు. చంద్రమానం ప్రకారం చవితి తిథి 18నే ఉందన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు

- కాపు మహిళా జీవితాల్లో వెలుగు రేఖలు
- కాపు నేస్తం కింద 7074 మందికి
- రూ. 10.61 కోట్లు విడుదల



లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేస్తున్న జేసీ గణేష్‌కుమార్ తదితరులు

కడప సెవెన్‌రోడ్స్ : వైఎస్ఆర్ కాపు నేస్తం పథకం కాపు మహిళల జీవితాల్లో వెలుగులు రేఖలు నింపుతోందని జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ అన్నారు. శనివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు బహిరంగ సభ నుంచి బటన్ నొక్కి 'వైఎస్ఆర్ కాపు నేస్తం' 4వ విడత లబ్ధి మొత్తాన్ని అర్హుల ఖాతాల్లో జమచేశారు. వీసీ ముగిశాక 7,074 మందికి మంజూరైన రూ.10,61,10,000ల మెగా చెక్కును అతిథులతో కలిసి జేసీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగి లబ్ధి చేకూరడంలో ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత సచివాలయాల్లోగానీ, జిల్లా అధికారి కార్యాలయంలోగానీ నేరుగా కలిసి తెలపవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబరు 1902కు కూడా కాల్ చేయొచ్చని సూచించారు.కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జెల వెంకట లక్ష్మీ, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బి. విజయలక్ష్మి, రాష్ట్ర మహిళా కమిషన్ జనరల్ సెక్రటరీ కె. ఉమా మహేశ్వరి, పూసర్ల (కృష్ణ బలిజ) కార్పొరేషన్ డైరెక్టర్ విజయ కుమారి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యం, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ టి. పి. వెంకట సుబ్బమ్మ, కడప మార్కెట్ యార్డు డైరెక్టర్ అడపాల రామకృష్ణ, కో–ఆప్షన్ మెంబర్ రాజేశ్వరి, బీసీ సంక్షేమశాఖ అధికారి వి.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక భద్రత సమకూరుతోంది



గతంలో కాపు మహిళలను ఏ నాయకుడు గుర్తించలేదు. ఈ ప్రభుత్వం మాకు సమాజంలో గుర్తింపునిచ్చింది. జగనన్న విద్యాదీవెన పథకం లబ్ధి కూడా అందుకుంటున్నాం. మహిళల ఆర్థిక ప్రగతికి పాటు పడుతున్న సీఎంను గతంలో ఎప్పుడూ చూడలేదు.

– ఎ. జయలక్ష్మి, ఓంశాంతి నగర్, కడప.

మా బతుకు నేస్తంగా మారింది



వైఎస్ఆర్ కాపునేస్తం పథకం మా కుటుంబానికి బతుకు నేస్తంగా మారింది. మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించిన సీఎం వైఎస్ జగన్‌కు ఎంతో రుణపడి ఉన్నాం. ఎప్పటికీ జగన్ మోహన్ రెడ్డే సీఎంగా ఉండాలని కోరుకుంటున్నా. – తోట రాజేశ్వరి, కాగితాలపెంట, కడప.

నాలుగు స్తంభాలపై నడుస్తున్న ప్రభుత్వం

- నిరంతరాయంగా సంక్షేమం, అభివృద్ధి
- మంత్రి ఆదిమూలపు సురేష్

మైదుకూరు : రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జవాబుదారీతనం, పారదర్శకత, అవినీతి రహిత, సమర్థవంతమైన పాలన అనే నాలుగు స్తంభాలపై నడుస్తోందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. మైదుకూరులో రూ.2.50 కోట్లతో నిర్మించిన మున్సిపాలిటీ నూతన భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి, కడప నగర మేయర్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్ బాబు, వ్యవసాయశాఖ ప్రభుత్వ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మున్సిపాలిటీ భవనంలోని పలు విభాగాలను ప్రారంభించి, పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వైఎస్ జగన్ ఒక్క అవకాశం ఇవ్వమంటే, ప్రజలు 151 సీట్లు ఇచ్చి అధికారాన్ని కట్టబెట్టారని అన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా వారి సంక్షేమం కోసం బాధ్యతగా పాలన చేయడమే జగనన్న జవాబుదారీతనమని పేర్కొన్నారు. టీడీపీ వారు పథకాలను జన్మభూమి కమిటీల ద్వారా పచ్చ చొక్కాల వారికే అందించారని ఆరోపించారు. నీరు–చెట్టు పేరుతో నిధులను దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. అలా కాకుండా ఏం చేసినా అందరికీ తెలిసేలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేస్తోందన్నారు. అదే పారదర్శకత అని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను దోచేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయన్నారు. ప్రజా ప్రతినిధులను పక్కనపెట్టి, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగుల ద్వారా ప్రతి పథకాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో సాయాన్ని అందిస్తుంటే ఇక అవినీతికి ఆస్కారం ఎక్కడని మంత్రి ప్రశ్నించారు. చంద్రబాబు తప్పు చేసి జైలుకెళితేకన్నకొడుకు, దత్తపుత్రుడు రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఎంపీపీలు థామస్, లక్ష్మయ్య, వీరనారాయణరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ డి.గంగాధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రఘురామిరెడ్డి, సీనియర్‌నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, పట్టణాధ్యక్షుడు లింగన్న, గల్లా నరసింహారెడ్డి, మహబూబ్ షరీఫ్, రేణుక తదితరులు పాల్గొన్నారు.



మైదుకూరులో మున్సిపాలిటీ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

టీడీపీ హయాంలో అవినీతే తప్ప అభివృద్ధి లేదు : ఎమ్మెల్యే

టీడీపీ ప్రభుత్వం అవినీతికి ఏ విధంగా పాల్పడిందో అందరికీ తెలుసునని, వేల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆరోపించారు. మైదుకూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేయకుండానే కోట్ల రూపాయలను దిగమింగారని తెలిపారు. ఆ కేసుల్లో మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు అరెస్టు అయి జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో, మున్సిపాలిటీలో సంక్షేమం బాగుందని టీడీపీ వారే అంటున్నారని తెలిపారు. సంక్షేమంతోపాటు తమ ప్రభుత్వం అభివృద్ధిలో కూడా ముందుందని పేర్కొన్నారు. మైదుకూరు మున్సిపాలిటీలో సీఎం ప్రత్యేక నిధులతో రూ.67 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

పండుగలా వ్యవసాయం : సురేష్‌బాబు

సీఎం జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగలా చేశారని కడప నగర మేయర్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్‌బాబు అన్నారు. జిల్లాలోని మైదుకూరు, పెద్దముడియం, ప్రొద్దుటూరు, చాపాడు, కడప తదితర మండలాల్లో లక్షా 25వేల ఎకరాలకు కేసీ కాలువకు నీరు రాక 2002 ప్రాంతంలో వరి పంట కనుమరుగైపోయిందని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 10 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో ఉన్న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను 44వేల క్యూసెక్కులకు పెంచారని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక దానిని 80వేల క్యూసెక్కులకు పెంచి రెండు కార్ల పంటలు పండేలా చేశారని కొనియాడారు. చంద్రబాబు తాను మారానని, 600 హామీలు ఇస్తే నమ్మి ప్రజలు 2014లో అధికారం కట్టబెట్టారని, అయితే ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసగించారని ఆరోపించారు. అదే వైఎస్ జగన్ ఇచ్చిన హామీలను ఇవ్వని హామీలను కూడా నెరవేర్చారని పేర్కొన్నారు. సంక్షేమానికి అభివృద్ధికి పెద్ద పీట వేశారని కొనియాడారు. మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మాట్లాడుతూ మున్సిపల్ నూతన భవనానికి ప్రహరీని మంజూరు చేయాలని మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కోరారు. ఆ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు.

పౌష్టికాహారం సరఫరాలో నిర్లక్ష్యం వద్దు





సమావేశంలో మాట్లాడుతున్న స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆర్జేడీ పద్మజ, సమావేశానికి హాజరైన సీడీపీఓలు

- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కర్నూలు ఆర్జేడీ పద్మజ

కడప కోటిరెడ్డి సర్కిల్ : అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న పౌష్టికాహారం సరఫరాలో నిర్లక్ష్యం వహించరాదని కర్నూలు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆర్జేడీ పద్మజ సూచించారు. శనివారం కడప కలెక్టరేట్‌లో డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన ఆరు జిల్లాల సీడీపీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు పౌష్టికాహారం అందించే కేంద్రాలుగా ఉండాలన్నారు. అలాగే గర్భవతులు, బాలింతలకు ఇంటికి సరఫరా చేసే టేక్ హోమ్ రేషన్ పంపిణీలో అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. అలాగే జగనన్న సురక్ష పథకంలో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పరీక్షలు చేయించాలన్నారు. అంగన్వాడీ భవనాల నిర్మాణాలు, ఆన్‌లైన్ సేవలు తదితర అంశాలపై ఆమె ప్రాజెక్టుల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పీడీ శ్రీలక్ష్మి, సీడీపీఓలు సునంద, వసంత, రమాదేవి, అరుణకుమారి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.


మది మదిలో మట్టి గణపయ్య



మాట్లాడుతున్న సమగ్ర శిక్షా అభియాన్ పథక అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి







ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి అందుకుంటున్న గీతా నందేశ్వర్, లక్ష్మి చెన్నకేశవ, బి. వెంకటేష్

- సాక్షి ఆధ్వర్యంలో మట్టి గణపతి తయారీకి చక్కటి స్పందన
- ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు
- ప్రారంభించిన ఎస్ఎస్ఏ పథక అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి
- విజేతలకు బహుమతులు అందజేసిన పొల్యూషన్ బోర్డు సభ్యుడు పాకా సురేష్

వైవీయూ/కడప ఎడ్యుకేషన్ : కడప నగరంలోని పవన్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో శనివారం సాక్షి మీడియా గ్రూప్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్త ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల తయారీ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి సమగ్ర శిక్ష అభియాన్ పథక అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో, చిన్నారుల్లో పర్యావరణ హితాన్ని కోరుతూ, మట్టి గణపతి ప్రాధాన్యతను చాటిచెప్పేలా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చిన్నారుల్లోని సృజనాత్మకతను వెలికితీసేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వంటి వాటితో కాకుండా స్వహస్తాలతో చిన్నారులే మట్టి గణపతిని తయారు చేసి పూజించుకునే అవకాశం సాక్షి మీడియా గ్రూపు అందించిందన్నారు. పవన్ విద్యాసంస్థల చైర్మన్ లెక్కల జోగిరామిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ హితాన్ని కాంక్షిస్తూ ప్రతిఏటా మట్టి గణపతి విగ్రహాల తయారీ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. మట్టి గణపతే మహా గణపతిగా భావించి పూజించాలని సూచించారు. అనంతరం యోగివేమన విశ్వవిద్యాలయం లలితకళల విభాగం అధ్యాపకులు చదలవాడ వెంకటేష్, ఎస్. చంటి ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసే విధానాన్ని ప్రదర్శన ద్వారా నిర్వహించారు. చిన్నారులు తమ చిట్టి చేతులతో మట్టి గణపతులను తీర్చిదిద్ది ప్రదర్శనకు ఉంచగా, ఉత్తమంగా నిలిచిన వాటికి న్యాయనిర్ణేతలు బహుమతులు ప్రకటించారు.

SAKSHI
SAKSHI DIGITAL
MEDIA GROUP

పర్యావరణం పట్ల చైతన్యం తీసుకురావాలి : పాకా సురేష్

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, పర్యావరణ హితమే మనందరి అభిమతం కావాలని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి బోర్డు సభ్యుడు పాకా సురేష్ పేర్కొన్నారు. మధ్యాహ్నం నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వైవీయూ లలితకళల విభాగం అధ్యాపకులు సి. వెంకటేష్, చంటి, సాక్షి యూనిట్ మేనేజర్ సి. హరినాథ్ రెడ్డి, అడ్వర్‌టైజ్‌మెంట్ రీజినల్ మేనేజర్ డి. సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతల వివరాలు : గీతా నందేశ్వర్ (ప్రథమ), లక్ష్మి చెన్నకేశవ (ద్వితీయ), బి. వెంకటేష్ (తృతీయ). **ప్రోత్సాహక బహుమతులు :** హనీషా, సి. సుదీప్, వి.మోహిత్, సాహిత్య, కె. గ్రీష్మ, సమీర, రెడ్డిలిఖిత్.



మట్టి వినాయక విగ్రహాల తయారీలో చిన్నారులు

ఉచిత శిక్షణ

కడప కల్చరల్ : నిరుద్యోగ యువతకు టూరిజం, హాస్పిటాలిటీ అంశాలలో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశం కల్పిస్తామని తిరుపతిలోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్/క్యాటరింగ్ టెక్నాలజీ, అప్లైడ్ న్యూట్రిషియన్ సంస్థ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రమణప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీ–డ్యాప్, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన సహకారంతో శిక్షణ ఉంటుందన్నారు. నాలుగు నెలల పాటు కిచెన్ సూపర్‌వైజర్ కోర్సు, మూడు నెలల పాటు రెస్టారెంట్ కెప్టెన్ కోర్సులలో శిక్షణ ఇస్తామన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన 30 మందికి ఈ శిక్షణ ఇస్తామన్నారు. వివరాలకు 9160912690 లేదా 91005 58006 నంబర్లలో సంప్రదించాలన్నారు.

వినాయకచవితి పండుగ సందర్భంగా
సాక్షి వినాయక వ్రతకల్పం
నేడే అందుకోండి...



క్లుప్తంగా

మహిళా ఖైదీలకు న్యాయ సాయంపై అవగాహన



మాట్లాడుతున్న జడ్జి ప్రదీప్‌కుమార్

కడప అర్బన్ : మహిళా ఖైదీలకు డీఎల్ఎస్ఏ సెక్రటరీ, జడ్జి ఎం.ప్రదీప్‌కుమార్ న్యాయ సాయంపై అవగాహన కల్పించారు. కడప నగర శివారులోని ప్రత్యేక మహిళా కారాగారంలో శనివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ సాయం, న్యాయసహాయం రక్షణ సలహా వ్యవస్థను వివరించారు. పారా లీగల్ వలంటీర్‌లు, లీగల్ ఎయిడ్ క్లినిక్ విధి విధానాలను తెలియజేశారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికారసంస్థ కడప వారిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రత్యేక కారాగారం సూపరింటెండెంట్ క్రిష్ణవేణి, డాక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

పశుపోషణ ద్వారా ఆర్థిక పురోగతి



పశుసంవర్ధశాఖ జేడీతో చర్చిస్తున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి

కడప అగ్రికల్చర్ : పశుపోషణ ద్వారా ఆర్థిక పురోగతిని సాధించవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యానశాఖ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా పశుసంవర్ధశాఖ అధికారి శారదమ్మతో పలు పథకాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో పశుపోషణ ద్వారా ఆర్థిక పురోగతి కోసం గొర్రెలు, మేకలు, కోళ్లు, పందుల పెంపకంతోపాటు పశుగ్రాసం, దాణా తయారీ కోసం యూనిట్ ఏర్పాటుకు 50 శాతం రాయితీతో రుణాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. గొర్రెలు, మేకల పెంపకంలో యూనిట్ పథకంలో రూ.10 లక్షల నుంచి 50 లక్షల వరకు గరిష్టంగా రాయితీ లభిస్తుందన్నారు. కోళ్ల అభివృద్ధి పథకంలో 100 పెట్టలు, పుంజులు సామర్థ్యం గల పెరటికోళ్ల యూనిట్‌కు 50 లక్షలు యూనిట్‌కు గాను రూ. 25 లక్షలు రాయితీ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పందుల పెంపకంలో 100 ఆడపందులు 10 మగ పందులతో కూడిన యూనిట్ ఏర్పాటు చేయుటకు 60 లక్షల ప్రాజెక్టుకు 30 లక్షల రాయితీ మంజూరు అవుతుందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పెద్ద దర్గాలో వైభవంగా గంధం సమర్పణ





అరీఫుల్లా సాహెబ్ ఇంటి నుంచి దర్గా వద్దకు గంధం తీసుకొస్తున్న దృశ్యం, ప్రార్థనలు చేస్తున ఏఆర్ రెహ్మాన్

కడప కల్చరల్ : కడప పెద్ద దర్గాగా పేరుగాంచిన అమీన్‌పీర్ దర్గాలో శనివారం హజరత్ సయ్యద్‌షా అమీనుల్లా మహమ్మద్ మహమ్మదుల్ హుసేనీ చిష్తివుల్ ఖాద్రీ సాహెబ్ ఉరుసు ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్‌షా ఆరీఫుల్లా హుసేనీ సాహెబ్ తమ ఇంటి నుంచి గంధం కలశంతో ఊరేగింపుగా దర్గాలోని గురువుల మజార్ వద్దకు చేరుకున్నారు. భక్తులైన ఫకీర్ల విన్యాసాలు, బ్యాండుమేళాల సందడితో ఊరేగింపు సాగింది. పీఠాధిపతి గురువుల మజార్ వద్ద భక్తిశ్రద్ధలతో గంధాన్ని సమర్పించి ఫాతెహా చేసి భక్తులందరికీ పంచి పెట్టారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా రాత్రి దర్గాను దర్శించుకున్నారు. గంధం ఉత్సవంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.

ఏఆర్ రెహ్మాన్ ప్రత్యేక ప్రార్థనలు

దర్గా భక్తుడైన ప్రముఖ విశ్వవిఖ్యాత సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహ్మాన్ గంధోత్సవంలో పాల్గొన్నారు. రాత్రి పొద్దుపోయాక దర్గాకు చేరుకున్న ఏఆర్ రెహ్మాన్ హజరత్ సయ్యద్‌షా అమీనుల్లా సాహెబ్ మజార్‌తోపాటు ఇతర గురువుల మజార్లను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

భక్తుల సందడి

ఉరుసు ఉత్సవాల కోసం శుక్రవారం నాటికే రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు దర్గా ప్రాంగణానికి చేరుకున్నారు. నిర్వాహకులు వారందరికీ వసతి, భోజన సౌకర్యం కల్పించారు. దర్గా ప్రాంగణంలో చిన్నచిన్న దుకాణాలు ఏర్పాటు చేయడంతో కొనుగోళ్లకు వచ్చిన జనంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. దర్గా ఆవరణం పూర్తిగా రంగురంగుల విద్యుత్ దీపాలతో కనుల పండువగా అలంకరించారు.

ఎమ్మెల్యే చొరవతో కువైట్ నుంచి ఇంటికి..

వల్లూరు/కడప కార్పొరేషన్ : కమలాపురం పట్టణానికి చెందిన కటిక ఖాదర్‌బాషా కువైట్‌లో ఇబ్బందులు పడుతుండగా ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి చొరవతో సురక్షితంగా ఇంటికి చేరుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. కమలాపురం పట్టణానికి చెందిన కటిక ఖాదర్ బాషా జీవనోపాధికై సుమారు 14 నెలల క్రితం కువైట్‌లో బేకరీలో పని చేయడానికి వెళ్లాడు. అక్కడ అతనికి పని భారం ఎక్కువ కావడంతో క్రమంగా ఆరోగ్యం క్షీణించడం ప్రారంభమైంది. దీంతోపాటు ఇంటి వద్ద వున్న భార్య అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఇంటికి తిరిగి రావాలని నిర్ణయించుకున్నాడు. విషయాన్ని స్పాన్సర్స్, మేనేజర్‌కు తెలుపగా 2 ఏళ్లు పూర్తయ్యేంత వరకు ఇండియాకు పంపబోమని, ఒకవేళ నీవు వెళ్లాలని నిర్ణయించుకుంటే ఏదో ఒక కేసు పెట్టి జైలుకు పంపుతామని అన్నారు. దీంతో కమలాపురానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత, రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు హిదాయత్‌కు విషయాన్ని తెలిపారు. ఆయన ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గల్ఫ్, కువైట్ కన్వీనర్‌లు ఇలియాస్, బాలిరెడ్డిలతో ఖాదర్ బాషా దీన స్థితిని గురించి, అతనికి సహకరించాలని కోరారు. వారు ఏపీఎన్ఆర్‌టీఎస్ రీజనల్ కో ఆర్డినేటర్ షేక్ జాఫర్ అలీ ద్వారా స్పాన్సర్స్‌తో మాట్లాడి టికెట్‌తోపాటు దారి ఖర్చులకు డబ్బులు ఇప్పించి సురక్షితంగా ఇండియాకు పంపారు.



ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న ఖాదర్ బాషా

ఏపీఎన్ఆర్‌టీఎస్ సేవలు అభినందనీయం

గల్ఫ్ ప్రవాసాంధ్రుల సమస్యలను పరిష్కరిస్తున్న ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీఎన్ఆర్‌టీఎస్)సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 14న రాత్రి కువైట్ నుంచి ఇంటికి సురక్షితంగా చేరుకున్న కటిక ఖాదర్ బాషా శనివారం కడపలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఖాదర్‌బాషా మాట్లాడుతూ ప్రవాసాంధ్రుల సమస్యల పరిష్కారం కోసం ఏపీఎన్ఆర్‌టీఎస్‌ను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ఏపీఎన్ఆర్‌టీఎస్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్ఆర్‌టీఎస్ ప్రొవిజినల్ కో ఆర్డినేటర్ ఎన్‌వీ సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐలు షేక్ అన్సర్, బాబు బాయ్, బాలయ్య పాల్గొన్నారు.

రాజుపాళెంలో వేమయ్య సందడి



రాజుపాళెం : రాజుపాళెంలో శనివారం సాయంత్రం గుర్రంపై వేమయ్య ఇంటింటికి తిరిగారు. అనంతపురం జిల్లా గాండ్లపెంట మండలం కటారుపల్లెకు చెందిన సాయిరెడ్డి గుర్రంపై ఇంటింటికి తిరుగుతూ రైతులు ఇచ్చిన ధనం, ధాన్యం తీసుకున్నాడు. వయసులో చిన్నవాడు అయినా గుర్రంపై తిరుగుతూ అప్పుడప్పుడు గుర్రాన్ని ఎగిరిస్తూ అందరిని అలరిస్తున్నాడు. వేమయ్య గుర్రాన్ని చూసేందుకు గ్రామ ప్రజలు ఆసక్తి చూపారు.

మృతదేహాలు బంధువులకు అప్పగింత

పీలేరు రూరల్ : చిత్తూరు – కర్నూలు జాతీయ రహదారిలో కేవీపల్లె మండలం కలికిరివాండ్లపల్లె సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి మృతదేహాలను శనివారం బంధువులకు అప్పగించారు. శుక్రవారం తుఫాను వాహనం – సిమెంట్ లారీ ఢీకొన్న ప్రమాదంలో ఐదుగురు మృతి చెందగా, 11 మంది తీవ్రంగా గాయపడిన విషయం విదితమే. శనివారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో హనుమంతు, మనంద, డ్రైవర్ హనుమంతు, శోభ, అంబికా మృతదేహాలకు పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. మృతులు, బాధితులు కర్ణాటక రాష్ట్రం బెల్గాం జిల్లా అత్తిణి తాలూకా బడచ్చి గ్రామానికి చెందిన విషయం తెలిసిందే.



మృతదేహాలను అంబులెన్స్‌లోకి తీసుకెళ్తున్న దృశ్యం

115 టన్నుల పసుపు మాయం

జమ్మలమడుగు : 2020లో మార్క్‌ఫెడ్ అధికారులు రైతుల నుంచి కొనుగోలు చేసి నిల్వ చేసిన పసుపు బస్తాల్లో తేడాలు చోటుచేసుకున్నాయి. అప్పట్లో 1600 టన్నులను పెద్దముడియం మండలం పెద్ద పసుపుల గ్రామంలోని ఒక ప్రైవేట్ గోదాములో నిల్వ చేశారు. దీని నిర్వహణ బాధ్యతను ఎన్‌సీఎంఎల్ అనే కంపెనీకి ప్రభుత్వం అప్పగించింది. దీనికి గాను ప్రభుత్వం బస్తాకు కొంత మేర డబ్బులు చెల్లిస్తుంది. ఈ నిల్వ చేసిన బస్తాల్లో అక్రమాల్లో చోటు చేసుకున్నాయని సమాచారం రావడంతో.. శనివారం మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నరసింహారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ కిషోర్ గోదామును తనిఖీ చేశారు. 115 టన్నుల పసుపు మాయం అయినట్లు నిర్ధారించారు.

ఈ సందర్భంగా మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ మాట్లాడుతూ మార్క్‌ఫెడ్ అధికారులకు ఈ విషయంలో ఎటువంటి సంబంధం లేదని, గోదాముకు సంబంధించి ఎన్‌సీఎంఎల్ కంపెనీ అధికారులు నిర్వహణతోపాటు తాళాలు కూడా వారి దగ్గరే ఉంచుకుంటారని తెలిపారు. దీనికి పూర్తి బాధ్యత వారే వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గోదాములో 2020లో 1600 టన్నుల బస్తాలను నిల్వ చేశామని, కొన్ని నెలల క్రితం ఆన్‌లైన్‌లో మొత్తం పసుపును ప్రభుత్వం వేలం వేసిందన్నారు. కొనుగోలు చేసిన వారు 1485 టన్నుల పసుపు బస్తాలను తీసుకెళ్లారని తెలిపారు. ఇంకా గోదాములో ఉండాల్సిన 115 టన్నుల పసుపు బస్తాలు కనిపించడం లేదని పేర్కొన్నారు. వీటిని ఎన్‌సీఎంఎల్ కంపెనీ నుంచి రికవరీ చేస్తామని చెప్పారు. దీనిపై ఎన్‌సీఎంఎల్ అధికారులతో మాట్లాడగా.. గోదాములో మాయం అయిన 115 టన్నుల పసుపు బస్తాలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన వ్యక్తులకు అందిస్తామని తెలిపారు. దీనికి పూర్తి బాధ్యత తమదేనని వారు పేర్కొన్నారు.

కడప జట్టు ఘన విజయం



అభినవ్ సెంట్రల్‌జోన్ జట్టు, (105 పరుగులు)



వరుణ్‌తేజ్‌రెడ్డి, కడప జట్టు, (5 వికెట్లు)

కడప స్పోర్ట్స్ : కడప నగరంలో నిర్వహిస్తున్న ఏసీఏ అండర్–19 అంతర్ జోనల్ వన్డే క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా సాగుతోంది. శనివారం వైఎస్ రాజారెడ్డి–ఏసీఏ క్రికెట్ మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లో కడప, గుంటూరు జట్లు పోటీపడ్డాయి. ఇందులో కడప జట్టు ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన కడప జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు జట్టు 31.4 ఓవర్లలో 119 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. జట్టులోని తౌఫిక్ 51 పరుగులు చేశాడు. కడప బౌలర్ వరుణ్‌తేజ్ రెడ్డి 5 వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు 29.4 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 123 పరుగులు చేసింది. జట్టులోని ప్రణీల్‌రెడ్డి 52 పరుగులు చేశాడు. దీంతో కడప జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

విశాఖ జట్టు జయభేరి

కేఓఆర్ఎం మైదానంలో నిర్వహించిన మరో మ్యాచ్‌లో విశాఖపట్నం, రెస్ట్ ఆఫ్ సౌత్‌జోన్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన విశాఖ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 244 పరుగులు చేసింది. జట్టులోని శ్రీవర్ధన్ 58, యువన్ 52 పరుగులు చేశారు. సౌత్‌జోన్ బౌలర్లు బ్రహ్మసాయితేజ్ రెడ్డి 3 వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సౌత్‌జోన్ జట్టు 228 పరుగులు చేసింది. జట్టులోని రెడ్డిరుషీల్ 89, అర్జున్ టెండూల్కర్ 51 పరుగులు చేశారు. విశాఖ బౌలర్లు శ్రీవర్ధన్ 3 వికెట్లు తీశాడు. దీంతో విశాఖపట్నం జట్టు 16 పరుగుల తేడాతో జయభేరి మోగించింది.

నార్త్‌జోన్ జట్టు జయకేతనం

కేఎస్ఆర్ఎం మైదానంలో నిర్వహించిన మరో మ్యాచ్‌లో రెస్ట్ ఆఫ్ నార్త్‌జోన్, రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచిన నార్త్‌జోన్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. జట్టులోని సుజాన్ 83, లోహిత్ 50 పరుగులు చేశారు. సెంట్రల్ జోన్ బౌలర్ గీత్ 3 వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సెంట్రల్‌జోన్ జట్టు 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. జట్టులోని అభినవ్ 105, రేవంత్ నాగకుమార్ 54 పరుగులు చేశారు. నార్త్ జోన్ బౌలర్ లోహిత్ 2 వికెట్లు తీశాడు. దీంతో రెస్ట్ ఆఫ్ నార్త్‌జోన్ జట్టు 9 పరుగుల ఆధిక్యంతో జయకేతనం ఎగురవేసింది.

మార్చురీలో గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం



కడప అర్బన్ : కడప నగర శివారులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కొన్నేళ్లుగా మానసిక అనారోగ్యం, నిరాశ్రయుల వార్డులో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వృద్ధుడు శుక్రవారం మృతి చెందాడు. ఆస్పత్రిలో చేరినప్పుడు ఆయన పేరు యాకోబ్ (60)గా రాశారు. మిగతా వివరాలు లేవు. ఆయన ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా వుంటే తమను సంప్రదించాలని కడప రిమ్స్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాసులు శనివారం తెలియజేశారు.

గణేష్ ఉత్సవాల ఏర్పాట్లలో అపశ్రుతి



మృతి చెందిన అమర్నాథ్

లింగాల : మండల పరిధి గుణకనపల్లె గ్రామంలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లలో అపశ్రుతి చోటుచేసుకుంది. వినాయకుని మండప నిర్మాణం కోసం మట్టి కోసం వెళ్లిన ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గుణకనపల్లె గ్రామానికి చెందిన గువ్వల అమర్నాథ్ (17) శనివారం మధ్యాహ్నం కొంత మంది యువకులతో కలిసి గ్రామంలో వినాయకుని మండప నిర్మాణం కోసం సమీపంలోని క్రషర్ వద్ద ఉన్న మట్టికోసం ట్రాక్టర్‌ను తీసుకుని వెళ్లారు. క్రషర్ వద్ద భారీగా ఉన్న దిన్నె నుసిమట్టిని ట్రాక్టర్‌లోకి పోస్తుండగా ఒక్కసారిగా నుసిమట్టి కూలిపోయి అమర్నాథ్ మీద పడింది. దీంతో ఆ యువకుడు మట్టిలో కూరుకుపోయాడు. ఆ మట్టిని తొలగించే సరికి మృతి చెందాడని హెడ్ కానిస్టేబుల్ నూరుబాషా తెలిపారు. యువకుడి మృతదేహానికి పులివెందుల ఏరియా ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహింపజేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఉన్న ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

జాగ్రత్తలు పాటించాలి

వినాయక చవితి ఉత్సవాల్లో యువకులు జాగ్రత్తలు పాటించాలని పోలీస్ అధికారులు తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేసిన ఎస్పీ

సాక్షి, నెట్‌వర్క్ : ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయన శనివారం కమలాపురం నియోజకవర్గం, కడపలోని పలు పోలీస్‌స్టేషన్‌లను తనిఖీ చేశారు. కమలాపురం, వీరపునాయునిపల్లె, వల్లూరు, పెండ్లిమర్రి, చింతకొమ్మదిన్నె, కడప నగరంలోని సెంట్రల్ క్రైమ్, సైబర్ క్రైమ్ స్టేషన్లను తనిఖీ నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు. నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, అసాంఘిక కార్యకలాపాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్టేషన్ల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కడప డీఎస్పీ ఎండీ షరీఫ్, కమలాపురం, కడప రూరల్ సీఐలు రామక్రిష్టారెడ్డి, విజయ భాస్కర్‌గౌడ్, కడప సైబర్, సెంట్రల్ క్రైమ్ సీఐలు శ్రీధర్‌నాయుడు, దేవకిరణ్, ఎస్ఐలు చిన్నపెద్దయ్య, కుల్లాయప్ప, అరుణ్‌రెడ్డి, మధుమల్లేశ్వర్‌రెడ్డి, సునీల్ కుమార్‌రెడ్డి, పెద్ద ఓబన్న తదితరులు ఉన్నారు.



కమలాపురం పోలీస్‌స్టేషన్ ఆవరణాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్


జిల్లా ఇన్‌చార్జి మంత్రిని కలిసి ఎస్పీ

కడప అర్బన్ : జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కడపలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ మర్యాద పూర్వకంగా కలిశారు.

వెల్లటూరులో ప్రాచీన శిలా శాసనం



శిలా శాసనాన్ని వెలికితీసిన బృందం సభ్యులు



ప్రాచీన శిలా శాసనం

పెండ్లిమర్రి : మండల పరిధి వెల్లటూరు గ్రామంలో శిథిలావస్థలో ఉన్న శివాలయం సమీపంలో ప్రాచీన కాలంలోని వైద్యానికి సంబంధించిన శిలా శాసనాన్ని శనివారం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.పి ప్రసాద్ ఆధ్వర్యంలో వెలికితీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం చేపట్టిన సాహి ప్రాజెక్టులో భాగంగా దేశంలోని అన్ని ప్రాంతాల్లో వైద్యానికి సంబంధించిన శిలా శాసనాలను వెతుకుతున్నామన్నారు. వెల్లటూరులో రోడ్డు పక్కన మట్టిలో కూరుకుపోయిన శిలా శాసనాన్ని మాజీ సర్పంచ్ లక్ష్మిరెడ్డి, గ్రామస్తుల సహకారంతో వెలికితీశామన్నారు. పశువైద్యంలో వెల్లటూరు గ్రామం ప్రసిద్ధికెక్కినట్లుగా తెలిపే చరిత్ర ఈ శాసనంలో ఉందన్నారు. ఈ శాసనాన్ని భావితరాల కోసం భద్రపరచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు శ్రీనివాసరావు, రవిబాబు, మధుసూదన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE, PRODDATUR.

G.W.O.P. No. 24 / 2023

(In the matter of appointment of guardians for the minor girl Nandimandalam Reshna, aged 5 years for their person and property)

1. Yamavaram Deevenamma
2. Nandimandalam Rathna Raju
3. Nandimandalam Reshna(Minor, Rep., by her natural guardians i.e., Petitioners No. 1&2)

...Petitioners

Vs

NIL

...Respondent

GWOPలో జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమేమనగా ! పై కనపరచిన ఒకటి రెండు పిటీషనర్లు, మైనరుగా ఉన్న మూడవ పిటీషనర్ కు సంరక్షక కర్తలుగా నియమించుటకు మరియు తద్వారా ఆమెకు చెందవలసిన ఆస్తిపాస్తులు నిర్వహించుటకు పై తెలిపిన కోర్టు వారి నుండి అనుమతి కోరుతూ పై GWOP కేసును వేసి ఉన్నారు. సదరు కేసు 29/09/2023 నాడు వాయిదాకు ఉన్నది. కావున యావన్మంది ప్రజానీకంలో ఎవరికైనా ఏవైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నయెడల 29/09/2023 వ తేదీన ఉదయం 10:30 కు హెజరై రాజశ్రీ గౌరవనీయులైన రెండవ అదనపు జిల్లా కోర్టు, ప్రొద్దుటూరు వారికి లిఖితపూర్వకముగా తమ అభ్యంతరాలు, ఆక్షేపణలను తెలుపుకొనవలయును. లేనిచో ఎవరికి కూడా ఏ అభ్యంతరములు ఉండజాలవు అని భావించబడును అని తెలియజేయుచున్నాము.

(రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

THOTA BALA SUBRAMANYAM,
B.S. ARSHIYA ANJUM,
ADVOCATES, KADAPA CITY - 516 004.

LODGE PROPERTY FOR SALE

Commercial Land of 147.22 Sq.Yds. alongwith Three Storied (GF+2) Building constructed thereon with 2496.21 Sq.Ft. (832.07 Sq.Ft. each) called Aishwarya Residency (Lodging) at Matkarwadi, Near Syndicate Bank, Adoni, Adoni Municipality, Kurnool District for sale.

Location: LAT: 15°37'22.3"N; LON: 77°16'22.6"E

RESERVE PRICE: Rs. 1.70 Crores

Date of Inspection: 22-09-2023
Date of Public Auction: 19-10-2023

Contact: 8897939899

GINNING MILL PROPERTY FOR SALE

Industrial Land of Ac. 2.00 Cents on which extent a Ginning Mill (30 Ginning & 1 Pressing Machines) is constructed thereon with 26,230 Sq.Ft Sheds (Approx) situated at Basapuram Road, Parvathapuram Village, Adoni Municipality, Adoni, Kurnool District for sale.

Location: LAT: 15°36'54.1"N; LON: 77°14'37.9"E

RESERVE PRICES:

Land & Building: Rs. 2.50 Crores
Plant & Machinery: Rs. 45.00 Lakhs

Date of Inspection: 22-09-2023
Date of Public Auction: 19-10-2023

Contact: 8897939899

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

COACHING

■ Dr. K.V.R. - Sir, (25Yrs Exp) Online Physics క్లాసెస్ 6AM to 7AM వినండి. Easy గా NEET / IIT లలో సీట్ సాధించండి. ఫీజు. 2000/– PM. సం॥ ✆ 88991 19988 [O-191616]

B.Sc. నర్సింగ్ అడ్మిషన్స్

■ అన్‌లైన్ స్టార్ట్ (18th వరకు), ఓన్లీ గర్ల్స్ కాలేజీలో Govt. సీట్స్ B.Sc., (నర్సింగ్)కి అడ్మిషన్స్ జరుగుచున్నవి. Q : ఇంటర్ + AP EAPCET లో Any ర్యాంక్. సంప్ర: జి. మురళీ, సెల్ : 9030661651. ATP. [A-2731]

శ్రీ శ్రీనివాస I.T.I ప్రొద్దుటూరు

■ 2023-24 సం॥నకు ఎలక్ట్రీషియన్ (80 సీట్లు), డ్రాఫ్ట్‌మేన్ సివిల్ (48 సీట్లు), ట్రేడుల యందు అడ్మిషన్లు జరుగుచున్నవి.చివరి తేది:19-09-2023 వెంటనే చేరుటకు సంప్ర: 9490633112. [C-777054]

NURSING ADMISSIONS

■ ఇంటర్ పాస్ అయిన స్టూడెంట్స్ కి B.Sc (నర్సింగ్) B.Sc. (MLT), BPT (ఫిజియోథెరపీ) GNM (నర్సింగ్), ఫ్రీ ఎడ్యుకేషన్, కాలేజీలో హాస్టల్ కలదు. సంప్ర: జి. మురళీ, సెల్ : 9030661651, ATP. [A-2732]

DISTANCE EDUCATION

■ ఒకే సం.లో 10వ తరగతి/ఇంటర్మీడియట్ . కేవలం 5 పేపర్లతో పూర్తి చేసుకునే అవకాశం.(MPC, Bi.PC, M.BiPC, CEC), Exams: March 2024, ✆ 8247457565. [T-4597]

REAL ESTATE

■ ప్రొద్దుటూరు పట్టణంలో ఇళ్లు, స్థలాలు భూములు, అపార్ట్‌మెంట్స్ కొనదలచిన వారు/ అమ్మదలచిన వారు. సంప్ర: చెమికల శ్రీనివాసులరెడ్డి, సెల్: 9885338730. [C-1220097]

SERVICEEAL

SURNAME CHANGE

■ SURNAME CHANGE I SABOLI VENKATA RAMANA S/o. SABOLI CHINNA LINGAIAH (LATE) (OLD NAME) (BRING MY PASSPORT No. K4167460) D.No.14/1281-1-1, BURUSWAMY MATAM STREET, PRODDATUR (TOWN & MANDAL), YSR DIST, AP. CHANGE MY SURNAME AS SHABOLI VENKATA RAMANA S/o. SHABOLI CHINNA LINGAIAH (LATE) (NEW NAME). [C-777060]

BUSINESS OFFER

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221708]

HEALTH CARE

NEURO

■ డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060. [T-1944]

WANTED

■ WANTED Teachers కడప నగరంలోని ప్రముఖ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 6th to 9th IIT మ్యాథ్స్ ఫౌండేషన్, 6th, 7th,8th తెలుగు మరియు స్పోకెన్ ఇంగ్లీష్ బోధించుటకు అర్హత అనుభవం కల టీచర్లు మరియు 300 మంది విద్యార్థులకు కట్టెల పొయ్యి మీద వంట చేయుటకు వంట మనిషి కావలెను. సెల్.9292607689, 9059004664. [C-777053]

■ కడపలో మురళి శారీ మందిర్ నందు పని చేయుటకు సేల్స్‌మెన్-5, డ్రైవరు-1, కంప్యూటర్ ఆపరేటర్-1 కావలెను.జీతం : 15,000/- మొదలు. సంప్ర॥ 9491786405,9246941444. [C-776960]

■ శ్రీవేన డీల్స్ దార్మిటీ A/c నందు పనిచేయుటకు సూపర్ వైజర్, ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయిన వాళ్ళు కావలెను. భోజనం & వసతి ఫ్రీ, జయలక్ష్మి జ్యువెల్లర్స్ ప్రక్కన, RTC బస్టాండ్ సర్కిల్, కడప. 7799387793, 8297649798. [C-776961]

■ మహిళ వర్కర్ కావలెను: కడప నగరంలో లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు హాస్టల్ మహిళ వర్కర్ కావలెను. భోజనం+వసతి కల్పించబడును. సంప్ర: 8919810825. [C-777059]

■ WANTED TELE CALLERS: కడపలో పనిచేయుటకు Telugu, Hindi, English బాషా మాట్లాడ కల్గిన Tele Callers కావలెను. Cell : 9640614336. [C-777058]

■ FACULTY TEACHERS : Wanted qualified and experienced Primary Teachers and Maths, English, PET and Warden for secondary section for a Reputed School in Rayachoty. Good salary for Person. Ph: 7093473533, 9505505044. [C-776964]

■ ADVT ఇంచార్జి, ఎలక్ట్రీషియన్, జెంట్స్ టైలర్, జెంట్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ జెంట్స్ క్యాషియర్, కావలెను. ఇంటర్వ్యూ: సోమ, సం.ప్ర: డ్రెస్ సర్కిల్, కోటి రెడ్డి సర్కిల్, కడప [L-94]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీతం:18K. హైదరాబాద్ Ph: 9640258899, విజయవాడ: 9640648899 [HA-612]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No.1) హైదరాబాద్‌లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను, భోజనం+వసతి, జీతం 15 -16 వేలు, ఫోన్: 8247500952, 9515108830 [H-788526]

■ రెయిన్‌బో కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు కావలెను. 10th, ఇంటర్, పాస్/ఫెయిల్ కమీషన్ ఇవ్వబడును, 2వీలర్ కంపల్సరీ, ఫోన్ : 9398981980 [H-189492]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221620]

■ కడప టౌన్ వారు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం॥ 12,000+ ఇన్సెంటివ్స్ కలవు. 9866942544 [G-7655]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) విజయవాడ. ఇండ్లలో ముసలివారికి సేవ చేయుటకు M/F కావలెను. భోజనం+వసతి కలదు. జీ: 15-16 వేలు ✆ 960 320 3355, 8247 500 792 [B-1206735]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12,000-35,000/- ఫ్రీ రూమ్ + భోజనం. Hyd. ఫోన్ : 7993583999 [HA-608]

■ Wanted High School Teachers for Physics & Hindi for a reputed School in Tirupati, Spot Appointment, Fluency in English is must, ✆ 8179467247. [T-1935]

■ తిరుపతి ఖాదీ కాలనీ నందు పని చేయుటకు అనుభవం గల కార్ డ్రైవర్ కావలెను. సంప్రదించండి సెల్: 98481 29430. [T-4595]

■ బ్యాంక్‌లో జీరో అకౌంట్ & డీమాట్ అకౌంట్ ఓపెన్ చేయుటకు టీమ్ లీడర్లు, ఎగ్జిక్యూటివ్స్ జిల్లాల వారీగా ఫీల్డ్ వర్క్ చేయడానికి కావలెను. ✆ 9000226327. [T-1225285]

■ శ్రీ సిటీ పరిధిలో ప్రముఖ సెక్యూరిటీ కంపెనీ తరపున పనిచేయుటకు సెక్యూరిటీ సిబ్బంది కావలెను. సెక్యూరిటీ గార్డ్ జీతం: 12,000,ASO జీతం:14,000,8గం. డ్యూటీ, EPF, ESI, రూము, భోజన సదుపాయం కలదు. ✆ 7680848899, 8886664039. [T-4594]

■ నోబుల్ హెల్త్‌కేర్ సర్వీసెస్ అనంతపురము నందు వృద్ధులు, బెడ్ రీడన్ పేషెంట్స్ పక్షవాతం పేషెంట్స్, బేబీ కేర్, కేర్ టేకర్స్ 24 గంటలు పనిచేయుటకు ఓర్పుగల ఆయాలు, నర్సులు ఆడ మరియు మగ కావలెను. వారికి ఆకర్షణీయమైన జీతం మరియు ఉచిత భోజనము వసతి సదుపాయం కలదు. వివరాలకు సంప్రదించవలసిన నెంబర్లు 9441018078, 6301341831. [A-7315]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409